వ్యాస మహర్షి రచించిన

# శ్రీ విష్ణు పురాణం




వచనం. డా. జయంతి చక్రవర్తి

నిత్ర 2021 క్యాలెండర్

Download Nithra Calendar Click Here

http://bit.ly/ntecpdf

3+ Million Downloads

తెలుగు లో No.1 క్యాలెండర్



# నిత్ర తెలుగు క్యాలెండర్

యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.
లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

- రోజు వీక్షణ / మాస వీక్షణ
- పంచాంగం
- శుభ ముహూర్తాలు
- దిన రాశి ఫలాలు
- పండుగలు మరియు సెలవు దినములు
- నోములు మరియు వ్రతాలు - 116
- ఉపవాస దినములు
- గౌరీ పంచాంగం / హోర చక్రము
- స్మార్ట్ టూల్స్ / రక్తదానం
- వాస్తు టిప్స్
- పద్యములు / శ్లోకాలు మరియు పురాణాలు
- పొడుపు కథలు / సామెతలు
- శిశు జనన పాద దోషములు
- నవరత్నములు
- నామకరణం
- బల్లిశాస్త్రము
- వివాహ మ్యాచింగ్
- అష్టమి / నవమి
- ముహూర్త విజ్ఞానము




నిత్ర తెలుగు క్యాలెండర్

అంతర్జాతీయ క్యాలెండర్‌లు

ప్రతివారం యూట్యూబ్‌లో శ్రీ కప్పగన్తు సుబ్బరామ సోమయాజులు గారి వారఫలాలు మరియు పండుగ విశేషాలు

ప్రతిరోజూ ఆ రోజూ విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.

# పురాణ పురుషుడు శ్రీమన్నారాయణుడు



# విషయసూచిక


శ్రీ విష్ణుపురాణంలోని విషయాలు 15
విష్ణుపురాణ కర్త ఎవరు? 17
పురాణ సంహితావతారం 18
సృష్టికి పూర్వం ఉన్నస్థితి 19
కాలస్వరూపం 21
భూదేవి చేసిన యజ్ఞ వరాహస్తుతి 24
చాతుర్వర్ణ వ్యవస్థ 26
బ్రహ్మ చేసిన సృష్టి 30
ప్రళయ స్వరూపం 31
రుద్రసృష్టి 32
మహాలక్ష్మి - మహావిష్ణువు 33
ఇంద్రుడి రాజ్య భంగం 34
బ్రహ్మ చేసిన విష్ణుస్తుతి 36
దేవర్షులు చేసిన విష్ణుస్తుతి 37
దేవతాకృత విష్ణుస్తుతి 38
క్షీరసాగర మథనం 39
ఇంద్రకృత లక్ష్మీస్తుతి 41
ధ్రువుడు చేసిన పురుషసూక్త స్తుతి 43
పురుషసూక్త స్తుతి 45
ధ్రువుడి స్తుతి 47
భక్త ప్రహ్లాదుడు 48
భారత చరిత్ర 54
జంబూ ద్వీపం 56
సూర్యుడి రథం మీద ఉండే దేవతలు 58
సూర్యుడు రథం మీద ఉండే
ఆదిత్యాది సప్తగణాల పట్టిక 59
జడభరతుడి చరిత్ర 60
భగవాన్ వేదవ్యాస మహర్షి చరిత్ర 63
ఋగ్వేదశాఖా భేదాలు 65
శుక్ల-కృష్ణ యజుర్వేద శాఖలు 67
సామవేద శాఖలు 69
అధర్వవేద శాఖలు 70
పురాణ సంహితలు 70
విష్ణుభక్తుల లక్షణాలు 72
శ్రీమహావిష్ణువు ఆరాధన-ఫలం 74
నిత్య నైమిత్తిక కర్మలు 76
సదాచార విశేషాలు 78
ప్రేత కర్మ 81
శ్రాద్ధ ప్రశంస 82
పితృదేవతలు గానం చేసే స్తోత్రం 84
శతధన్వోపాఖ్యానం 88
రేవతి-బలరాముడు 90
బ్రహ్మపార విష్ణుస్తవం 91
జనక రాజవంశం 93
ఊర్వశీ పురూరవుల వృత్తాంతం 95
కౌశికవంశం 100
యయాతి చరిత్ర 102
యదువంశం 104
శిశుపాలుడు 105
యదువంశంలో శ్రీకృష్ణ జననం 106
జహ్నువు నుంచి పరీక్షిత్తు వరకు
ఉన్న రాజవంశాలు 107
మగధ రాజవంశం 110
నందమౌర్య శుంగ
ఆంధ్ర అభీర నాగవంశాలు 111
కలియుగం-కృతయుగం 114
పృథివీగీతం 115
శ్రీకృష్ణావతారం 116
శిశురక్షా మంత్రం 126
కాళీయ మర్దనం 128
శ్రీకృష్ణలీలలు 131
కాలయవనుడు-ముచికుందుడు 132
శ్రీవిష్ణుపురాణం ఫలశ్రుతి 135

# ఉపోద్ఘాతము

అం.ఆ

**వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ ।**
**నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥**

**వ్యాసం వశిష్ఠనప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్ ।**
**పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్ ॥**

## అష్టాదశ పురాణాలు

మన భారతవాఙ్మయంలో వేదాల తరువాత అంతటి ప్రాశస్త్యాన్ని పొందిన గ్రంథాలు పురాణాలు. వేదాల్లో చెప్పిన ధర్మాల్ని కథలరూపంలో, ఆఖ్యానాల రూపంలో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా తెలియచెప్పేవే పురాణాలు. అందుకే పురాణాల్ని పంచమవేదంగా కీర్తించారు. అసలు పురాణం అంటే? పురా అపినవం-పురాతనమైనప్పటికీ నూతనంగా వుండేది అని అర్థం. అలాగే 'పురా ఆనతి' అంటే ప్రాచీనకాలంలో జరిగింది అని, వాయుపురాణం పురాణశబ్దాన్ని నిర్వచిస్తే, 'పురాఏతత్ అభూత్' పూర్వం ఇలా జరిగింది అని బ్రహ్మాండ పురాణం పురాణశబ్దానికి అర్థాన్ని చెబుతుంది. వీటన్నిటినీ క్రోడీకరించి చూస్తే పురాణం అంటే పూర్వకాలంలో జరిగిన ఎన్నో విషయాల్ని వివరించి చెప్పేది అని తెలుస్తోంది.

పురాణాలు ఎన్ని-

పురాణాలు మహాపురాణాలు, ఉపపురాణాలని రెండు విధాలుగా వున్నాయి. మహాపురాణాలు 18, అలాగే ఉపపురాణాలు 18.

**బ్రహ్మం పాద్మం వైష్ణవం చ వాయవీయం తథైవచ ।**
**భాగవతం నారదదీయం మార్కండేయంచ కీర్తితమ్ ॥**

**ఆగ్నేయంచ భవిష్యంచ బ్రహ్మవైవర్త లింగకే ।**
**వారాహంచ తథా స్కాందం వామనం కూర్మ సంజ్ఞకమ్ ।**
**మాత్స్యం చ గారుడం తద్వద్బ్రహ్మాండాఖ్యమితి త్రిషట్ ॥**

1.బ్రహ్మపురాణం 2.పద్మపురాణం 3.విష్ణుపురాణం 4.వాయు పురాణం 5.భాగవత పురాణం 6.నారదపురాణం 7.మార్కండేయ పురాణం

8.అగ్నిపురాణం 9.భవిష్యపురాణం 10.బ్రహ్మవైవర్త పురాణం 11.లింగపురాణం 12. వరాహ పురాణం 13.స్కాంద పురాణం 14.వామన పురాణం 15.కూర్మ పురాణం 16.మత్స్య పురాణం 17.గరుడ పురాణం 18.బ్రహ్మాండ పురాణం- ఈ పద్దెనిమిదీ మహాపురాణాలు. అలాగే 18 ఉపపురాణాలు కూడా వున్నాయి. ఈ మహాపురాణాల పేర్లని గుర్తుంచుకోవటానికి శ్లోకం కూడా వుంది.

**'మ' ద్వయం 'భ' ద్వయం చైవ 'బ్ర'త్రయం 'వ' చతుష్టయం।**
**అనాపలింగ కూస్కాని పురాణాని పృథక్ పృథక్ ॥**

'మ' తో మొదలయ్యేవి రెండు 1.మత్స్య 2.మార్కండేయ

'భ' తో మొదలయ్యేవి రెండు 1.భాగవత 2.భవిష్య

'బ్ర' తో మొదలయ్యేవి మూడు 1.బ్రహ్మ 2.బ్రహ్మవైవర్త 3.బ్రహ్మాండ

'వ' తో మొదలయ్యేవి నాలుగు 1.వాయు 2.విష్ణు 3.వామన 4.వరాహ

అ-అగ్ని, నా-నారద, ప-పద్మ, లిం-లింగ, గ-గరుడ, కూ-కూర్మ, స్కా-స్కాంద ఇలా మొత్తం పద్దెనిమిది పురాణాలు.

## పురాణాలు విష్ణుస్వరూపం

అష్టాదశ పురాణాలను సాక్షాత్తు విష్ణు స్వరూపంగా పోల్చారు. 18 పురాణాలని మహావిష్ణువు శరీరంలోని 18 అంగాలుగా భావిస్తారు మన ప్రాచీన ఋషులు.

1. బ్రహ్మపురాణం - శ్రీ మహావిష్ణువు శిరస్సు
2. పద్మపురాణం - శ్రీ మహావిష్ణువు హృదయం
3. విష్ణుపురాణం - శ్రీ మహావిష్ణువు కుడిభుజం
4. వాయుపురాణం - శ్రీ మహావిష్ణువు ఎడమభుజం
5. భాగవతపురాణం - శ్రీ మహావిష్ణువు ఊరువులు
6. నారదపురాణం - శ్రీ మహావిష్ణువు నాభి
7. మార్కండేయపురాణం - శ్రీ మహావిష్ణువు కుడిపాదం
8. అగ్నిపురాణం - శ్రీ మహావిష్ణువు ఎడమపాదం

| | | | |
|---|---|---|---|
| 9. | భవిష్యపురాణం | - | శ్రీ మహావిష్ణువు కుడిమోకాలు |
| 10. | బ్రహ్మవైవర్తపురాణం | - | శ్రీ మహావిష్ణువు ఎడమమోకాలు |
| 11. | లింగపురాణం | - | శ్రీ మహావిష్ణువు కుడి చీలమండ |
| 12. | వరాహపురాణం | - | శ్రీ మహావిష్ణువు ఎడమ చీలమండ |
| 13. | స్కందపురాణం | - | శ్రీ మహావిష్ణువు కేశాలు |
| 14. | వామనపురాణం | - | శ్రీ మహావిష్ణువు చర్మం |
| 15. | కూర్మపురాణం | - | శ్రీ మహావిష్ణువు పృష్ఠభాగం |
| 16. | మత్స్యపురాణం | - | శ్రీ మహావిష్ణువు మెదడు |
| 17. | గరుడపురాణం | - | శ్రీ మహావిష్ణువు మాంససారం |
| 18. | బ్రహ్మాండపురాణం | - | శ్రీ మహావిష్ణువు ఎముకలు |

పురాణ లక్షణం :-

**సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశోమన్వంత రాణి చ ।**
**వంశానుచరితం చేతి పురాణం పంచ లక్షణం ॥**

పురాణానికి ఐదు లక్షణాలు ప్రధానంగా వుండాలని చెప్పారు. 1.సర్గ-అంటే ప్రపంచ సృష్టి, 2.ప్రతిసర్గ-ఈ ప్రపంచ ప్రళయం, 3.వంశం-రాజుల, ఋషుల, దేవతలకు సంబంధించిన వంశ విశేషాలు-అవతారాలు 4.వంశానుచరితం-రాజవంశాలలో, ఋషుల వంశాలలో పుట్టిన వారి జీవితచరిత్రలు, 5.మన్వంతరాలు-మనువులు, మనువు ద్వారా ఏర్పడ్డ సంతతి, ఆయా మన్వంతరాలలో జరిగిన విశేషాలు. ఈ విధంగా ప్రతిపురాణం పంచలక్షణాలతో కూడి వుంటుంది.

పురాణకర్త :-

**విష్ణోరంశో మునిర్జాత సత్యవత్యాం పరాశరాత్ ।**
**పురాణ సంహితాం దధ్యే తేషాం ధర్మ విధిత్సయా ॥**

అనే ఈ ప్రమాణ శ్లోకం ప్రకారం సత్యవతీ పరాశర మహర్షి కుమారుడుగా శ్రీ మహావిష్ణు అంశంతో జన్మించిన వ్యాసుడే అష్టాదశ పురాణాల కర్త అని తెలుస్తోంది. ఈయననే కృష్ణద్వైపాయనుడు అని కూడా అంటారు. పురాణాలకు కర్త వ్యాసుడైతే వక్త సూతమహర్షి. ఈయన నైమిశారణ్యంలో శౌనకాది మహామునులకు ఈ పురాణాలన్నిటినీ ప్రబోధించాడు.

పురాణాల ప్రాచీనత :-

వేద వాఙ్మయం ఎంత విస్తృతంగా వుందో, పురాణ వాఙ్మయం కూడా అంత విస్తృతంగా వుంది. సాధారణంగా లోకంలో వేదాలు అత్యంత ప్రాచీనమైనవని చెబుతారు. అయితే ఈ శ్లోకం వేదాలకన్నా పురాణాలే ప్రాచీనమైనవని చెబుతుంది.

**పురాణం సర్వశాస్త్రాణాం ప్రథమం బ్రహ్మణాస్మృతమ్ ।**
**నిత్యం శబ్దమయం పుణ్యం శతకోటి ప్రవిస్తరమ్ ।**
**అనంతరంచ వక్త్రేభ్యః వేదాంతస్య వినిర్గతాః ॥**

పూర్వం బ్రహ్మ నోటి నుంచి వందకోట్ల శ్లోకాలతో ముందు పురాణాలు బయలుదేరి ఆ తరువాత వేదాలు బయలుదేరాయట. ఇలా వందకోట్ల శ్లోకాలతో చతుర్ముఖ బ్రహ్మతో చెప్పబడ్డ పురాణం మొత్తం ఒక్కటిగానే వుండేది. అల్పబుద్ధులైన మానవుల కోసం ఆ బ్రహ్మదేవుడే వ్యాసుడి రూపంలో వచ్చి ఆ కోటిశ్లోకాల పురాణాన్ని నాలుగు లక్షల శ్లోకాలలోకి కుదించి దాన్ని పద్దెనిమిది పురాణాలుగా రచించాడని స్కందపురాణం చెబుతుంది.

**పురాణమేక మేవాసీ దస్మిన్ కల్పాంతరే నృప ।**
**త్రివర్గ సాధనం పుణ్యం శతకోటి ప్రవిస్తరమ్ ॥**
**స్మృత్వా జగాదచ మునీన్ ప్రతి దేవశ్చతుర్ముఖః ।**
**చతుర్లక్ష ప్రమాణేన ద్వాపరే ద్వాపరే సదా ।**
**తదష్టాదశథా కృత్వా భూర్లోకేఽ స్మిన్ ప్రభాష్యతే ॥** *(స్కంద పురాణం)*

## పాఠకులకు నమస్కారం

భగవాన్ వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలు ఆర్షవిద్యా భాండాగారాలు. ఆ భాండాగారాలలో నిక్షిప్తమైన ప్రధాన విషయాల్ని 18 పుస్తకాలుగా క్రోడీకరించి మీ ముందుకు తెస్తున్నాం. సరళమైన భాషలో మేము ప్రచురించిన ఈ 18 పురాణాలని ఆదరించి, మమ్మల్ని ప్రోత్సహిస్తారని ఆశిస్తూ... మీ

***- ప్రకాశకులు, వచనకర్త***

# అష్టాదశ పురాణాల మొదటి వక్త - శ్రోత

అష్టాదశ పురాణాలను మొదటగా చెప్పిన వక్తలు వారి నుంచి మొదటిసారి విన్న శ్రోతలు ఈ క్రింద చెప్పిన విధంగా వుంటారు. అదేవిధంగా ఒక్కొక్క పురాణానికి వక్తృ శ్రోతృపరంపర వేరువేరు విధాలుగా ఉండవచ్చు.

| సం. పురాణం | ఏకల్ప వృత్తాంతం | వక్తృశ్రోతలు |
|---|---|---|
| 1. బ్రహ్మ పురాణాన్ని | బ్రహ్మ కల్పంలో | బ్రహ్మ మరీచి మహామునికి బోధించాడు |
| 2. పద్మ పురాణాన్ని | పద్మ కల్పంలో | స్వాయంభువుమనువు బ్రహ్మకు బోధించాడు |
| 3. విష్ణు పురాణాన్ని | వరాహ కల్పంలో | పరాశరుడు బ్రహ్మకు బోధించాడు |
| 4. శివ(వాయు)పురాణాన్ని | శ్వేత కల్పంలో | శివుడు వాయువుకు బోధించాడు |
| 5. భాగవత పురాణాన్ని | సారస్వత కల్పంలో | విష్ణువు బ్రహ్మకు బోధించాడు |
| 6. నారద పురాణాన్ని | బృహత్ కల్పంలో | పూర్వ భాగాన్ని – సనకాదులు నారదునికి బోధించారు.<br>ఉత్తరభాగాన్ని – వశిష్ఠుడు మాంధాతకు బోధించాడు |
| 7. మార్కండేయ పురాణాన్ని | శ్వేత వారాహకల్పంలో | మార్కండేయుడు జైమినికి బోధించాడు |
| 8. అగ్ని పురాణాన్ని | ఈశాన కల్పంలో | అగ్నిదేవుడు వశిష్ఠునికి బోధించాడు |
| 9. భవిష్య పురాణాన్ని | అఘోర కల్పంలో | బ్రహ్మ మనువుకు బోధించాడు |
| 10. బ్రహ్మవైవర్త పురాణాన్ని | రథంతర కల్పంలో | సావర్ణి నారదునికి బోధించాడు |
| 11. లింగ పురాణాన్ని | కల్పాంత కల్పంలో | పరమశివుడు నారదునికి బోధించాడు |
| 12. వరాహ పురాణాన్ని | మనుకల్పంలో | విష్ణువు పృథ్వికి బోధించాడు |
| 13. స్కాంద పురాణాన్ని | తత్పురుషకల్పంలో | స్కందుడు భూమికి బోధించాడు |
| 14. వామన పురాణాన్ని | కూర్మ కల్పంలో | బ్రహ్మ పులస్త్య మహామునికి బోధించాడు |
| 15. కూర్మ పురాణాన్ని | లక్ష్మీ కల్పంలో | విష్ణువు పులస్త్య మహామునికి బోధించాడు |
| 16. మత్స్య పురాణాన్ని | సప్త కల్పంలో | విష్ణువు మనువుకు బోధించాడు |
| 17. గరుడ పురాణాన్ని | గరుడ కల్పంలో | విష్ణువు మనువుకు బోధించాడు |
| 18. బ్రహ్మాండ పురాణాన్ని | భవిష్య కల్పంలో | బ్రహ్మ మనువుకు బోధించాడు |

# పురాణాలు ఎందుకు చదవాలి?

**పురాణశ్రవణే శ్రద్ధా యస్య స్యాద్ద్విజోత్తమమ్ ।**
**తస్య సాక్షాత్ప్రసన్నః స్యాత్ శివో విష్ణుశ్చ సానుగః ॥**

**యత్స్నాత్వా పుష్కరే తీర్థే యాగే సింధౌ చ సంగమే ।**
**తత్ఫలం ద్విగుణం తస్య శ్రద్ధయా వై శృణోతి యః ॥**

**యే పఠంతి పురాణాని శృణ్వన్తి చ సమాహితాః ।**
**ప్రత్యక్షరం లభంత్యేతే కపిలాదానజం ఫలమ్ ॥**

**అపుత్రో లభతే పుత్రం ధనార్థీ లభతే ధనమ్ ।**
**విద్యార్థీ లభతే విద్యాం మోక్షార్థీ మోక్షమాప్నుయాత్ ॥**

**యే శృణ్వన్తి పురాణాని కోటిజన్మార్జితం ఖలు ।**
**పాపజాలంతు తే హిత్వా గచ్ఛన్తి హరిమందిరమ్ ॥**


పురాణాలు వినడంలో ఎవరికైతే శ్రద్ధ ఉంటుందో మరియు నిత్యము ఎవరైతే శ్రవణం చేస్తారో, అటువంటి వారి విషయంలో శివ-కేశవులు మరియు వారి గణాలు సంపూర్ణానుగ్రహం ప్రదర్శిస్తారు. పుష్కర తీర్థాల్లో, ప్రయాగ మొదలైన నదీసంగమ క్షేత్రాల్లో స్నానాలాచరిస్తే ఏవిధమైన పుణ్యం పొందగలరో దాని రెట్టింపు పుణ్యం పురాణ శ్రోతలకు లభిస్తుంది. భక్తి శ్రద్ధలతో పురాణ పఠన-శ్రవణాలు చేసేవారు కపిలగోవును దానం చేస్తే కలిగే పుణ్యరాశిని పొందగలరు. పుత్రులు లేనివారు పుత్రులను, దరిద్రులు ధనాన్ని, విద్యార్థులు విద్యను, మోక్షగాములు మోక్షాన్ని పొందగలరు. పురాణ శ్రోతలు తమ కోటి జన్మల పాపాలను దూరం చేసికొని చివర్లో శ్రీమన్నారాయణమూర్తి సాయుజ్యం పొందగలరు.

# పురాణ వైభవం

**అష్టాదశ పురాణానాం నామధేయాని యః పఠేత్ ।**
**త్రి సంధ్యాం జపతే నిత్యం సోఽశ్వమేధ ఫలం లభేత్ ॥**

ఈ అష్టాదశ మహాపురాణాల పేర్లను ఉదయ-మధ్యాహ్న-సాయంకాల సమయాల్లో ఎవరైతే పఠిస్తారో వారు అశ్వమేధ ఫలాన్ని పొందగలరని భావం.

# శ్రీ విష్ణు పురాణం



శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే ॥

నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమమ్।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్ ॥

అష్టాదశ పురాణాలలో మూడోది శ్రీవిష్ణుపురాణం. 'వైష్ణవం దక్షిణతో బాహుః' అన్న వచనం ప్రకారం శ్రీమహావిష్ణువు బాహువుగా ఈ పురాణం చెప్పబడింది. 'త్రయోవింశతి సాహస్రం త్ర్వమాణం' అన్న మాటప్రకారం ఈ పురాణంలో మొత్తం 23 వేల శ్లోకాలున్నాయి. ఆరు అంశాలుగా విభాగించబడిన ఈ పురాణంలో మొత్తం 126 అధ్యాయాలున్నాయి.

## శ్రీ విష్ణుపురాణంలోని విషయాలు

**మొదటి అంశం :** ఇందులో పురాణ సంహిత అవతారం, సృష్టి పూర్వస్థితి, కాలస్వరూపం, భూతసృష్టి, చాతుర్వర్ణవ్యవస్థ, సృష్టిక్రమవర్ణనం, రుద్ర సృష్టి, ఇంద్రుడి రాజ్యభంగం, ధ్రువుడి చరిత్ర, పృథుచరిత్ర, ప్రచేతసుడి వంశం, ప్రహ్లాదచరిత్ర, పృథురాజ్య పట్టాభిషేకం వంటి ప్రధాన విషయాలు వివరించబడ్డాయి.

**రెండో అంశం :** ఇందులో భారత చరిత్ర, జంబూద్వీప వర్ణనం, ప్లక్షద్వీప వర్ణనం, ముల్లోకాల వర్ణన, నరక, పాతాళాల వర్ణన, జ్యోతిర్మండల విశేషాలు, సూర్యుడి రథంలో వుండే దేవతలు, నవగ్రహాదిజ్యోతిర్మండలం, సూర్యమహిమ, జడభరతోపాఖ్యానం, భరతుడి ఉపదేశం, ఋభుముని అద్వైత ప్రవచనం, తదితర విషయాలు సవివరంగా వర్ణించబడ్డాయి.

**మూడోఅంశం :** పద్నాలుగు మన్వంతరాలు, వేదవ్యాసచరిత్ర, ఋగ్వేద శాఖలు, కృష్ణయజుర్వేదశాఖా వివరణ, సామశాఖావివరం, యమలోక వర్ణన,

విష్ణుఆరాధన ప్రశంస, బ్రహ్మచర్యాశ్రమప్రశంస, గృహస్థాశ్రమ ప్రశంస, జాతకర్మాదికం, ఉత్తర క్రియావిధానం, శ్రాద్ధభోక్తలు, సదాచార వర్ణన లాంటి ప్రధాన విషయాలు ఈ అంశంలో వివరించబడ్డాయి.

**నాలుగో అంశం :** ఈ విభాగంలో రాజవంశాల వివరణ, ఇక్ష్వాకు వంశం, మాంధాతృవంశం, సరులచరిత్ర, జనకుడి వంశవృక్షం, చంద్రుడి చరిత్ర, ఊర్వశీ పురూరవులు, గంగాచరిత్ర, కౌశికవంశం, రజవంశం, యయాతి చరిత్ర, యదువంశం, శ్రీకృష్ణావతారం, దుష్యంతుడు, ద్రుహ్యువంశం, అంగవంశం, పూరువంశం, హస్తినాపుర నిర్మాణం, భవిష్యరాజవంశం, మగధరాజవంశం, మౌర్య, నాగవంశాలు వర్ణించబడ్డాయి.

**అయిదో అంశం :** శ్రీకృష్ణావతారం, కంసుడిదురాలోచన, శ్రీకృష్ణుడి మథురాగమనం, బలరామకృష్ణుల లీలావిహారం, కాళియమర్దనం, ధేనుకాసుర వధ, ప్రలంబాసుర వధ, గోవర్ధనగిరి పూజ, గోవింద పట్టాభిషేకం, వృషభాసురవధ, ధనుర్యాగం, కేశివధ, కుబ్జానుగ్రహం, కువలయపీడ వధ, కంసాసుర సంహారం, జరాసంధుడి పరాజయం, ముచికుందుడు బదరికాశ్రమానికి వెళ్ళటం, యమునా వర్ణన, రుక్మిణీకల్యాణం, నరకాసుర వధ, ఉషాపరిణయం, బాణాసురసంహారం, ఉషా అనిరుద్ధుల కల్యాణం, పౌండ్రకవాసుదేవ వధ, బలరాముడి పరాక్రమం, యాదవకుల ఉపసంహారం, శ్రీకృష్ణవైకుంఠగమనం, పరీక్షిత్తుకి పట్టాభిషేకం వంటి ప్రధాన విషయాలు ఈ విభాగంలో చెప్పబడ్డాయి.

**ఆరో అంశం :** ఇందులో కలిస్వరూపం, కలియుగధర్మాలు, ప్రళయం, ప్రళయస్వరూపం, నైమిత్తిక ప్రళయం, మోక్షం, కౌశిధ్వజ–ఖాండిక్యోపాఖ్యానం, ఖాండిక్యపుత్రుడి రాజ్యాభిషేకం, బ్రహ్మతత్త్వ విచారణ వంటి విషయాలు ప్రధానంగా వర్ణించబడ్డాయి.

శ్రీవైష్ణవసిద్ధాంతాలకి మూలం ఈ విష్ణుపురాణం. అందుకే శ్రీవైష్ణవులు, విష్ణుపురాణాన్ని వైష్ణవధర్మప్రబోధాత్మక గ్రంథంగా ప్రశంసిస్తారు.

భారతే భగవద్గీతా ధర్మశాస్త్రేషు మానవః ।
వేదేషు పౌరుషం సూక్తం పురాణేషు చ వైష్ణవం ॥

శ్రీవైష్ణవులు మహాభారతంలో భగవద్గీతని, ధర్మశాస్త్రాల్లో మనుస్మృతిని, వేదాలలో పురుష సూక్తాన్ని, పురాణాలలో విష్ణుపురాణాన్ని పరమ ప్రామాణికంగా పరిగణిస్తారు. శ్రీవైష్ణవుల ద్వైతమతానికి అనుకూలంగా ఈ పురాణంలో ఎన్నో సన్నివేశాలు కనిపిస్తాయి. అందుకే భగవద్రామానుజాచార్యులవారు తమ శ్రీభాష్యంలో వైష్ణవ సిద్ధాంతాన్ని ప్రతిపాదించేడప్పుడు విష్ణు పురాణంలోని ఎన్నో శ్లోకాల్ని ఉదహరించారు.

## విష్ణుపురాణ కర్త ఎవరు?

అష్టాదశ పురాణాలన్నీ వేదవ్యాస విరచితాలేనని పండితుల విశ్వాసం. అయితే ఈ పద్దెనిమిది పురాణాలలో ఒక్క విష్ణు పురాణంలో మాత్రమే 'శ్రీపరాశరమునివిరచితే" అని అధ్యాయాంతంలో గద్యం కనిపిస్తుంది. అంతేకాక పురాణం అంతా 'శ్రీపరాశర ఉవాచ' అనే ఉంటుంది. దీనిని బట్టి విష్ణుపురాణం వ్యాసులవారి తండ్రి పరాశర మహర్షి రాశాడని తెలుస్తోంది. శ్రీవైష్ణవులు కూడా విష్ణు పురాణాన్ని పరాశర ప్రోక్తంగానే అంగీకరిస్తారు. ఈ లెక్కన పద్దెనిమిది పురాణాలని కాక వ్యాసుల వారు పదిహేడు పురాణాలనే రచించారని భావించాల్సి వస్తుంది.

ఈ పురాణాన్ని పరాశరమహర్షి తన శిష్యుడైన మైత్రేయమహర్షికి బోధించినట్టు గ్రంథంలో కనిపిస్తుంది. కొందరు పండితులవాదం ప్రకారం విష్ణు పురాణాన్ని బోధించటం ద్వారా ప్రచారం చేసింది పరాశరులని, రచించింది మాత్రం వ్యాసులవారేనని అభిప్రాయపడతారు. మొదట పరాశర మహర్షి మైత్రేయుడికి ఈ పురాణాన్ని బోధించగా, దాన్ని విని వ్యాసులవారు శ్లోకాల రూపంలో గ్రంథస్తం చేసివుంటారని కొందరి భావన. దీన్ని గనుక అంగీకరిస్తే విష్ణు పురాణం పరాశర మహర్షి చేత చెప్పబడి నప్పటికీ దాన్ని శ్లోకాల రూపంలో రచించి అందించినవారు వ్యాసమహర్షి అని భావించవచ్చు. ఏదేమైనా ఈ విష్ణుపురాణ కర్తృత్వం గురించి పండితులు పరిశీలించవలసి వుంది.

# పురాణ సంహితావతారం

తత్త్వేన యశ్చిదచిదీశ్వర తత్స్వభావ ।
భోగాపవర్గ తదుపాయగతీ రుదారః ॥

సందర్శయ న్నిరమిమీత పురాణరత్నం ।
తస్మై నమోమునివరాయ పరాశరాయ ॥

పూర్వం ఒకనాడు మైత్రేయుడు తనగురుదేవుడైన పరాశరమహర్షికి నమస్కరించి "గురుదేవా! తమరి దయతో నేను వేదవేదాంగాలన్నీ అభ్యసించాను. సకలశాస్త్రాలనీ అధ్యయనం చేసాను. అయితే నాకు ఈ ప్రపంచ సృష్టి, స్థితి లయాల గురించి తెలుసుకోవాలనే కోరిక వుంది. నేను ఈ ప్రపంచమంతా దేనితో నిండివుందో, దేనిద్వారా పెరుగుతుందో, చివరికది దేనిలో లీనమౌతోందో, అలాగే పంచభూతాలు, వాటి స్థానాలు, ప్రమాణాలు, దేవతలవంశాలు, మన్వంతరాలు, నాలుగుయుగాల ధర్మాలు, వేదశాఖావిభాగాలు ఇవన్నీ వినాలనుకుంటున్నాను. దయచేసి తమరు నాకు ప్రబోధించండి అని వేడుకున్నాడు.

మైత్రేయుడి విన్నపాన్ని మన్నించిన పరాశర ముని "మైత్రేయా! చాలామంచి కోరికే కోరావు. పూర్వం మా పితామహుడైన వశిష్ఠ మహర్షి చెప్పిన వృత్తాంతం నీ కోరిక వినటంతోనే నాకు జ్ఞాపకం వచ్చింది. ఒకనాడు విశ్వామిత్రుడు పంపగా ఒక రాక్షసుడు మా తండ్రి శక్తిమహర్షిని భక్షించాడు. ఆ విషయం తెలుసుకున్న నేను నాతండ్రి మరణానికి కారణమైన అసురలందర్నీ భస్మంచేయాలని సంకల్పించి ఒక సత్రయాగాన్ని మొదలుపెట్టాను. ఆ యాగంలో ఎంతోమంది అసురులు పడి భస్మమై పోతున్నారు. అప్పుడు దయామయుడైన మా తాతగారు వశిష్ఠమహర్షి అక్కడికి వచ్చి నాయనా! నీ తండ్రి మరణం విధిలిఖితం. జ్ఞానులకి కోపం కలగకూడదు. ఎంతోకాలం కష్టపడి సంపాదించుకున్న కీర్తి తపస్సు, క్రోధం వల్ల నశిస్తాయి. మోక్షానికి అవరోధమైన ఈ కోపాన్ని నీవు విడిచిపెట్టు. ఇప్పటికే ఏనేరం చేయని ఎంతోమంది రాక్షసులు నీ యాగంలో పడి మసైపోయారు. కనుక శాంతించు. ఇంతటితో యాగాన్ని ఆపేయి అన్నారు.

మైత్రేయా! తాతగారి మాటమన్నించి నేను చేస్తున్న సత్రయాగాన్ని ఆపేశాను. అప్పుడు పులస్త్యుడు అక్కడికి విచ్చేయగా వశిష్ఠులవారు ఆయనకి అర్ఘ్యపాద్యాలు ఇచ్చి గౌరవించారు. తాతగారి ఆతిథ్యానికి ఎంతో సంతోషించిన పులస్త్యమహర్షి ఆయనకి నమస్కరించి నాతో “నాయనా! మీ తాతగారి మాటమన్నించి యాగాన్ని ఆపేశావు. చాలామంచిది. దీనివల్ల ఎంతోమంది, నాపుత్రులకి ప్రాణగండం తప్పింది. ఇంత గొప్పపనిచేశావు కాబట్టి నీకొక వరం ఇస్తున్నాను. నీవు కూడా ఒక పురాణసంహితకి కర్తవవుతావు. దేవతలందరి తత్త్వాన్నీ నీవు తెలుసుకోగలుగుతావు. నీ మనసు ప్రవృత్తి నివృత్తి అనే రెండూ మార్గాల్లో స్వచ్ఛంగా ప్రకాశిస్తుంది” అని పలికాడు.

మైత్రేయా! ఆనాడు పులస్త్యమహర్షి ఇచ్చిన వరప్రభావం వల్ల నీవడిగిన అన్ని విషయాలూ నాకు స్పష్టంగా గోచరిస్తున్నాయి. చెబుతున్నా విను – ఈ ప్రపంచమంతా శ్రీమహావిష్ణువు నుంచే పుట్టింది. ఆయనలోనే నిలిచి చివరికది ఆయనలోనే లయమైపోతుంది” అని చెప్పాడు.

## సృష్టికి పూర్వం ఉన్న స్థితి

అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే ।
సదైక రూపరూపాయ విష్ణవే సర్వజిష్ణవే ॥ 1

నమో హిరణ్యగర్భాయ హరయే శంకరాయచ ।
వాసుదేవాయ తారాయ సర్గ స్థిత్యన్తకారిణే ॥ 2

ఏకానేక స్వరూపాయ స్థూలసూక్ష్మాత్మనే నమః ।
అవ్యక్త వ్యక్తరూపాయ విష్ణవే ముక్తి హేతవే ॥ 3

సర్గ స్థితి వినాశానాం జగతో యో జగన్మయః ।
మూలభూతో నమస్తస్మై విష్ణవే పరమాత్మనే ॥ 4

ఆధారభూతం విశ్వస్యా ప్యణీయాంస మణీయాసామ్ ।
ప్రణమ్య సర్వభూతస్థ మచ్యుతం పురుషోత్తమ్ ॥ 5

జ్ఞానస్వరూపా మత్యన్త నిర్మలం పరమార్థతః ।
తమేవార్థ స్వరూపేణ భ్రాన్తిదర్శనతః స్థితమ్ ॥ 6

విష్ణుం గ్రసిష్ణుం విశ్వస్య స్థితౌసర్గే తథా ప్రభుమ్ ।
ప్రణమ్య జగతామీశ మజన్మక్షయ మవ్యయమ్ ॥ 7

(శ్లో॥ 1–7)

'అవికారుడు– ఎలాంటి వికారాలు లేనివాడు. అనగా ఉనికి, పుట్టటం, పెరగటం, తరగటం, మార్పుచెందటం, నశించటం అనే షడ్భావవికారాలు లేనివాడు, శుద్ధుడు–పవిత్రమైన వాడు, నిత్యుడు–నిత్యం ఉండేవాడు, విష్ణువు–సర్వత్రా వ్యాపించినవాడు, హిరణ్యగర్భుడు – సృష్టికర్త, హరయే–శంకరుడు, వాసుదేవుడు–అందరు దేవతలకూ నివాసమైనవాడు, అందర్నీ తరింపచేసేవాడు, సృష్టిస్థితి లయకారకుడు, ఏక, అనేకస్వరూపాలు కలిగినవాడు, స్థూల, సూక్ష్మదేహాలు కలిగినవాడు, వ్యక్తావ్యక్త స్వరూపుడు, ముక్తికి కారకుడు, వార్థక్యం, మృత్యువు లేనివాడు, సృష్టికి బీజంలాంటివాడు అయిన పరమాత్మకు నమస్కారం".

సృష్టికి పూర్వం పరమాత్మ అనేది ఒక్కటే ఉన్నది. ఆ పరమాత్మే అన్ని జీవుల్లో ఆత్మరూపంతో కొలువైవుంది. అది ఎలాంటి జన్మాది వికారాలులేనిది. దానికి నామం రూపం వర్ణం అనేవేవీలేవు. అసలు అది ఒకటుంది అని చెప్పటానికి వీలులేనిది. అంతటా వ్యాపించింది. అలాంటి సర్వవ్యాపకుడైన పరమాత్మనే 'వాసుదేవుడు' అని అంటాడు.

నిత్యుడైవున్న ఆ వాసుదేవుడే పరబ్రహ్మ. ఆయనే వ్యక్తరూపంలో పరమపురుషుడని చెప్పబడుతున్నాడు. పరబ్రహ్మతత్త్వాన్ని తెలుసుకున్న జ్ఞానులు మాత్రమే ఆయన నివసించే పరమపదాన్ని చేరుకుంటారు. సర్వవ్యాపి అయిన పరబ్రహ్మ వ్యక్తంగానూ అవ్యక్తంగానూ వుంటాడు. కాలంకూడా విష్ణురూపమే.

సృష్టికిపూర్వం పగలూలేదు, రాత్రీలేదు, నింగీలేదు, నేలాలేదు, చీకటీలేదు, వెలుతురు లేదు. ఉన్నది ఒక్కటే పరబ్రహ్మం. ఆ పరబ్రహ్మమే విష్ణువు. విష్ణు స్వరూపం నుంచే ప్రధాన పురుషుడు అనగా ఆదిపురుషుడు

ఆవిర్భవించాడు. ఆయన నుంచే నానావిధ నామరూపాత్మకమైన ప్రపంచమంతా సృష్టించబడింది. కాలం పరబ్రహ్మస్వరూపం. దానికి తుది మొదలు రెండూ లేవు. అందుకే ఈ సృష్టి స్థితి లయాలక్రమాన్ని అరికట్టటం ఎవరికీ సాధ్యంకాదు.

సర్వేశ్వరుడైన విష్ణువే అణురూపంలో బ్రహ్మాది త్రిమూర్తుల రూపంలో వ్యక్త స్థితిని పొందుతాడు. నూతన సృష్టి ఆరంభంలో మొదట ఆవిర్భవించింది మహతత్త్వం. ఆ మహతత్త్వమే బుద్ధి అనబడుతుంది. ఆ బుద్ధి సాత్విక, రాజస, తామస అనే మూడు రకాలుగా అభివ్యక్తమవుతుంది. బుద్ధి ఇలా త్రిగుణాత్మకం అవటం వలన ఇది పంచభూతాలకి, ఇంద్రియాలకీ కారణమవుతోంది. మొదట అహంకారతత్త్వం, శబ్దతన్మాత్రని వ్యాప్తి చేసింది. ఆ శబ్ద తన్మాత్రక నుంచి ఆకాశాన్ని సృష్టించింది. ఆ ఆకాశం నుంచి స్పర్శ, తద్వారా స్పర్శ గుణకం నుంచి వాయువు, వాయువు ద్వారా అగ్ని, అగ్ని నుంచి రసానికి ఆధారమైన జలం, ఆ జలం నుంచి భూమి ఆవిర్భవించాయి.

ఒక్కడే పరమాత్మ. ఆయనే మహావిష్ణువు. ఆ విష్ణువే సృష్టి స్థితి లయకారిణి, బ్రహ్మవిష్ణు శివాత్మిక అనే శక్తిగా పేర్కొనబడతాడు. తానే స్రష్టగా మారి తనను తానే సృష్టించుకుంటాడు. విష్ణువై తను చేసిన సృష్టిని పాలిస్తాడు. చివరికి సంహర్తగా మారి తన సృష్టిని తానే లయం చేస్తాడు. ఇలా పృధివి అప్ తేజో వాయురాకాశాలనే పంచభూతాలు, జ్ఞాన కర్మేంద్రియాలు, అతఃకరణ, పురుషుడనే తత్త్వం, ఈ సకల ప్రపంచం అంతా విష్ణువే. సర్వభూతాత్ముడు, విశ్వరూపుడు, అవ్యయుడు కూడా ఆ మహావిష్ణువే.

## కాలస్వరూపం

తనంత తానే ఆవిర్భవించిన పరమాత్మ అనగా సుగుణరూపంలో ఆవిర్భవించిన శ్రీమహావిష్ణువు ఆయుర్ధాయం బ్రహ్మ మానాన్ని అనుసరించి వంద సంవత్సరాలు. బ్రహ్మమానాన్ని 'పరాయువు' అంటారు. ఆ పరాయువులో సగభాగాన్ని పరార్ధంగా వ్యవహరిస్తారు. ఈ పరార్ధంలో మొదటి ఏభై సంవత్సరాలు 'పూర్వపరార్ధం' కాగా, రెండో ఏభై సంవత్సరాలు 'ద్వితీయపరార్ధం' గా చెప్పబడ్డాయి.

శ్రీమహావిష్ణువుకాల స్వరూపం ఈవిధంగా వుంటుంది. ఇక చరాచరప్రపంచం అందులోని జీవుల జీవనకాలపరిమాణం ఎలా వుంటుందంటే -

15 నిముషాలు ఒక కాష్ఠ, 30కాష్ఠలు 1కళ, 30 కళలు 1 ముహూర్తం, 30 ముహూర్తాలు 1 రోజు(పగలు + రాత్రి) 30 రోజులు 1 మాసం, 15రోజులు 1 పక్షం (శుక్ల-కృష్ణ పక్షాలు) 2పక్షాలు ఒకమాసం, 6 మాసాలు-1 ఆయనం. 2 ఆయనాలు (ఉత్తరాయణ-దక్షిణాయనాలు) 1సంవత్సరం. ఈ ఆయనాలలో ఉత్తరాయనంలో వచ్చే 6మాసాలు దేవతలకి ఒక పగలు-పితృదేవతలకి ఒకరాత్రి. దక్షిణాయనంలో వచ్చే ఆరుమాసాలు దేవతలకి ఒకరాత్రి, పితృదేవతలకి ఒక పగలుగా వుంటాయి. దేవతలవేయి సంవత్సరాల (దేవకాలమానం) కాలాన్ని ఒక మహాయుగం అంటారు. అలాంటి నాలుగువేల దివ్య సంవత్సరాలు ఒక యుగం అవుతుంది.

| యుగాలు | యుగసంధ్య | యుగసంధ్యాంశం |
|---|---|---|
| కృతయుగం (4వేల దివ్యసంవత్సరాలు) | 400 దివ్య సంవత్సరాలు | 400 సంవత్సరాలు |
| త్రేతాయుగం (3వేల దివ్యసంవత్సరాలు) | 300 దివ్య సంవత్సరాలు | 300 సంవత్సరాలు |
| ద్వాపరయుగం (2వేల దివ్యసంవత్సరాలు) | 200 దివ్య సంవత్సరాలు | 200 సంవత్సరాలు |
| కలియుగం (1వేయి దివ్యసంవత్సరాలు) | 100 దివ్య సంవత్సరాలు | 100 సంవత్సరాలు |

ఈ విధంగా ఒక పూర్తియుగ పరిమాణం మొత్తం 10వేలు. యుగసంధ్య -సంధ్యాంశకాలం 2వేల దివ్య సంవత్సరాలు కలిపితే ఒక మహాయుగం గడుస్తుంది.

ఇలాంటి వెయ్యి మహాయుగాలు బ్రహ్మదేవుడికి ఒకపగలు. ఆయన పగటికాలంలో పద్నాలుగుమంది మనువులు, సప్తర్షులు, దేవతలు, చరాచరసృష్టి మొత్తం ఒకే కాలంలో సృష్టించబడి చివరికి ఉపసంహరింపబడుతుంటారు.

71 మహాయుగాలు (చతుర్యుగాలు) గడిస్తే ఒక మన్వంతరం అవుతుంది. దీనినే మనువుకాలం అంటారు. ఒక కోటి ఇరవై లక్షల దివ్య సంవత్సరాలు బ్రహ్మదేవుడి రోజు ప్రమాణం.

ఒక మన్వంతరంలో ఎనిమిది లక్షల ఏభైఏడువేల నూట నలభైమూడు (8,57,143) దివ్య వర్షాల ప్రమాణంతోవుంటుంది. దాన్నే మానవకాల ప్రమాణంలో చెప్పాలంటే ఒక మన్వంతరం. ముప్పై కోట్ల ఎనభై అయిదులక్షల డెభ్బైఒక్కవేల నాలుగు వందల ఇరవై తొమ్మిది సంవత్సరాలు (30,85,71,429) వుంటుంది.

బ్రహ్మదేవుడి పగలు పూర్తయ్యాక చివరి సమయంలో నైమిత్తిక ప్రళయం ఏర్పడుతుంది. అప్పుడు బ్రహ్మదేవుడు నారాయణ స్వరూపాన్ని ధరించి ముల్లోకాల్నీ మ్రింగి తన ఉదరంలో దాచుకుని, హాయిగా శేషతల్పం మీద శయనిస్తాడు. ఆయన నాభికమలంలో బ్రహ్మ నిద్రిస్తాడు. ఆ సమయంలో యోగులందరూ ఆయన్ని ధ్యానిస్తూ వుంటారు. ఈ పగటికాలం ఎంతవుందో అంతేకాలం రాత్రి ఉంటుంది. ఆ రాత్రి కాలమంతా వారు నిద్రపోయి తిరిగి పగలుకాల ప్రారంభం నుంచి నూతన సృష్టిని చేయటం ప్రారంభిస్తారు. ఇలాంటి రోజులు, పక్షాలు, మాసాలు లెక్క ప్రకారం ఒక సంవత్సరం అయినాయి. అలాంటి వంద సంవత్సరాలు బ్రహ్మకి పరాయుర్ధాయం అవుతుంది. ప్రస్తుతం బ్రహ్మదేవుడికి 'పాద్మమహాకల్పం' అనే ఒక పదార్థం గతించిపోయి, ఇప్పుడు ద్వితీయ పరార్థం 'వరాహకల్పం' అనే పేరుతో మొదటి కల్పం నడుస్తుంది.

ఆ విధంగా కల్పం చివర సృష్టినంతా ఉపసంహరించి ఒక రాత్రంతా నీటిమీద నిద్రపోయాడు నారాయణుడు. (నారాఃఆయనం యస్య సః నారాయణః) నీటి మీద విశ్రమించాడు. కాబట్టి ఆయనకి నారాయణుడు అన్నపేరు ఏర్పడింది. అప్పుడు బ్రహ్మదేవుడు ప్రళయకాలంలో భూమిమొత్తం సముద్రంలో మునిగి పోయిందని గ్రహించి, దాన్ని ఉద్ధరించమని నారాయణుణ్ణి కోరాడు. బ్రహ్మ ప్రార్థన విన్ని ఆయన పూర్వకల్పాలలో లాగానే తాను మత్స్యకూర్మాది అనేక శరీరాల్ని ధరించాలనుకున్నాడు. ముందుగా యజ్ఞవరాహరూపాన్ని ధరించి

జనలోకంలో వున్న సిద్ధులు మహర్షులు, స్తుతిస్తుండగా భూమిని ఉద్ధరించాలని నీటి లోపలకి ప్రవేశించాడు. ఆ విధంగా పాతాళంలోకి ప్రవేశించిన యజ్ఞవరాహమూర్తిని చూసి, భూదేవి ఎంతో భక్తి ప్రపత్తులతో ఇలా స్తుతించింది.

## భూదేవి చేసిన యజ్ఞ వరాహస్తుతి

నమస్తే పుణ్డరీకాక్షతుభ్యం శంఖగదాధర ।
మామూద్ధరాస్మాదద్యత్వం త్వత్తోహం పూర్వముత్థితా ॥ 1

త్వయాహ ముద్ధృతా పూర్వం తన్మయాహంజనారన ।
తథాన్యానిచభూతాని గగనాదీ న్యశేషతః ॥ 2

నమస్తే పరమాత్మాత్మన్ పురుషాత్మన్నమోస్తుతే ।
ప్రధానవ్యక్తభూతాయ కాలభూతాయ తేనమః ॥ 3

త్వంకర్తా సర్వభూతానాం త్వం పాతా త్వం వినాశకృత్ ।
సర్గాదిషుప్రభో బ్రహ్మవిష్ణురుద్రాత్మ రూపధృత్ ॥ 4

సంభక్షయిత్వాసకలం జగత్యేకార్ణవీకృతే ।
శేషేత్వమేవగోవిన్ద చిన్త్యమానోమనీ షిభిః ॥ 5

భవతో యత్పరం రూపం తన్నజానాతికశ్చన ।
అవతారేషుయద్రూపంతదర్చన్తిదివౌకసః ॥ 6

త్వామారాధ్యపరం బ్రహ్మ యాతాముక్తిం ముముక్షవః ।
వాసుదేవమనారాధ్య కో మోక్షం సమవాస్స్యతి ॥ 7

యత్కిఞ్చన్మనసాగ్రాహ్యం యద్గ్రాహ్యం చక్షురాదిభిః ।
బుద్ధ్యాచయత్పరిచ్ఛేద్యం తద్రూపమఖిలంతవ ॥ 8

త్వన్మయాహంత్వదాధారాత్వత్సృష్టాత్వత్స మాశ్రయా ।
మాధవీమితా లోకోయమభిధత్తే తతోహిమాం ॥ 9

జయాఖిలజ్ఞానమయ జయస్థూలమయావ్యయ ।
జయానన్తజయా వ్యక్తజయ వ్యక్తమయ ప్రభో ॥ 10

పరాపరాత్మన్ సర్వాత్మన్ జయయజ్ఞపతే ఽనఘ ।
త్వం యజ్ఞస్త్వంవషట్కారస్త్వ మోంకారస్త్వమగ్నయః ॥ 11
త్వం వేదాస్త్వంతదఙ్గనిత్వం యజ్ఞపురుషోహరే ।
సూర్యాదయోగ్రహాస్తా రానక్షత్రాణ్యఖిలానిచ ॥ 12
మూర్తామూర్తమదృశ్యంచ దృశ్యంచపురుషోత్తమ ।
యచ్చోక్తం యచ్చనైవోక్తం మయాత్ర పరమేశ్వర ॥
తత్సర్వంత్వం నమస్తుభ్యం భూయోభుయోనమోనమః॥ 13

*(శ్లో॥12-24)*

భూదేవి చేసిన స్తుతికి సంతోషించిన యజ్ఞవరాహమూర్తి, సామస్వరంతో ఒక్కసారిగా గర్జించాడు. వాడి అయిన తన కోరలతో ఆ భూదేవిని పాతాళం నుంచి పైకి లేవనెత్తాడు. అలా భూమిని ఆయన పైకి ఎత్తుతున్నప్పుడు వరాహమూర్తి ముఖం నుంచి వచ్చే గాలుల తాకిడికి సముద్రంలోని జలాలు పైకెగసి జనోలోకంలో ఉన్న సనకసనందనాది మునులందర్నీ పావనం చేసాయి.

ఆ విధంగా సముద్రంలో మునిగిపోయిన ధరణిని తన కోరలతో పైకి తీసుకువచ్చిన వరాహమూర్తి ఒక్కసారిగా తన వేదమయశరీరాన్ని విదిల్చాడు. అప్పుడు ఆయన రోమాలలో వున్న మునులు జనోలోకంలో వున్న సిద్ధులు, మహర్షులు వినయంగా శిరసు వంచి ఆ యజ్ఞవరాహమూర్తిని మహావైభవంగా స్తుతించారు.

## మునులు చేసిన యజ్ఞ వరాహస్తుతి

జయేశ్వరాణాంపరమేశకేశవ ప్రభో గదాశంఖధరాసిచక్రభృత్ ।
ప్రసూతినాశస్థితి హేతురీశ్వరస్త్వమేవనాన్యత్పరమంచ యత్పదమ్ ॥ 1
పాదేషు వేదాస్తవయూపదం ష్ట్రద న్తేషు యజ్ఞాశ్చితయశ్చవక్త్రే ।
హుతాశజిహ్వో ఽసి తనూరుహాణి దర్భాః ప్రభో యజ్ఞపు మాంస్త్వమేవ ॥ 2
విలోచనే రాత్ర్యహనీమహాత్మన్ సర్వాత్మకం బ్రహ్మపరంశిరస్తే ।
సూక్తాన్యశేషాణి సటాకలాపో ఘ్రాణంసమస్తాని హవీంషి దేవ ॥ 3

స్రుక్తుండ సామస్వరధీర నాద ప్రాగ్వంశకాయాఖిల సత్రసంధే ।
పూర్తేష్టధర్మ శ్రవణోఽసి దేవసనాతనాత్మన్ భగవన్ ప్రసీద ॥ 4
పదక్రమాక్రాన్తభువం భవన్తమాది స్థితించాక్షర విశ్వమూర్తే ।
విశ్వస్యవిద్మః పరమేశ్వరోఽసి ప్రసీద నాథోఽసి చరాచరస్య ॥ 5
దంష్ట్రా గ్రవిన్యస్తమశేషమే తద్భూమండలం నాథ విభావ్యతే తే ।
విగాహతః పద్మవనం విలగ్నం సరోజినీపత్ర మివోఢపజ్కమ్ ॥ 6
ద్యావాపృథివ్యోరతుల ప్రభావ యదన్తరం తద్వపుషాతవైవ ।
వ్యాప్తంజగద్వ్యాప్తి సమర్థదీప్తె హితాయవిశ్వస్యవిభో భవత్వమ్ ॥ 7
పరమార్థస్త్వమేవైకోనాన్యోస్తి జగతః పతే ।
తవైవ మహిమాయేనవ్యాప్తమే తచ్చరాచరమ్ ॥ 8
యదేతద్దృశ్యతే మూర్తమేతత్ జ్ఞానాత్మనస్తవ ।
భ్రాన్తిజ్ఞానేనపశ్యన్తిజగ ద్రూపమయోగినః ॥ 9
జ్ఞానస్వరూపమఖిలం జగదేతదబుద్ధయః ।
అర్థస్వరూపం పశ్యన్తోభ్రామ్యన్తేమోహనం ప్లవే ॥ 10 *(శ్లో॥31-44)*

ఇలా మునులందరి చేతా ప్రస్తుతించబడ్డ యజ్ఞవరాహమూర్తి భూమిని కోరలమీద నుంచి దించి నీటిపైన నిలిపాడు. ఆ వరాహమూర్తి శరీరం ఎంతో విశాలమైంది. అందుకే అది సముద్ర జలాలలో మునిగిపోక పెద్ద ఓడలా నిల్చివుంది. భూమి సమంగా ఏర్పడటంతో గడిచిన ప్రళయంలో నశించిన పర్వతాల్ని, సప్తద్వీపాలని, భూర్భువస్సు వరాది ఊర్ధ్వలోకాలనీ అతలవితలాది పాతాళాది అథోలోకాల్ని, యథాతథంగా పునఃసృష్టించాడు నారాయణుడు. ఆ విధంగా అన్ని లోకాలూ ఏర్పడగా తానే చతుర్ముఖ బ్రహ్మస్వరూపాన్ని ధరించి సృష్టికార్యక్రమాన్ని కొనసాగించాడు.

## చాతుర్వర్ణ వ్యవస్థ

జగత్తునంతా సృష్టించాలనుకున్న బ్రహ్మ ఒక్కసారి మనసులో సత్య వస్తువుని ధ్యానించాడు. వెంటనే ఆయన ముఖం నుంచి సత్త్వగుణ సంపన్నులైన

ప్రజలు ఆవిర్భవించారు. తరువాత రొమ్ము నుంచి రజోగుణ ప్రధానులు, తొడల నుంచి రజస్తమోగుణ ప్రధానులు, పాదాల నుంచి తమో గుణం అధికంగా వుండే ప్రజలు ఉదయించారు.

యజ్ఞనిర్వహణ కోసం బ్రహ్మ మానవుల్ని ఈ విధంగా సృష్టించాడు. చాతుర్వర్ణ ప్రజలకి ఉత్తమసాధనం యజ్ఞం చేయటం. యజ్ఞం వల్ల సంతృప్తి చెందిన దేవతలు వర్షాలు కురిపించి ప్రజలకి ఆహారం పండేలా చేస్తారు. కనుక యజ్ఞాలు మానవ కల్యాణానికి హేతువులు. యజ్ఞం వల్ల మానవులు మోక్షాన్ని, స్వర్గాన్నీ పొందవచ్చు.

చాతుర్వర్ణ వ్యవస్థలో వున్న ప్రజలు శ్రద్ధాచార సంపన్నులు. పరిశుద్ధమైన మనసు కలవారు. అనుష్ఠానాలు చేయటం ద్వారా పాపాల్ని తొలగించుకున్నవారు, ఎలాంటి బాధలూ లేనివారందరూ యధేచ్ఛగా లోక సంచారాన్ని చేయగలరు. వారికి హృదయం పవిత్రమై అందులో నారాయణుణ్ణి నిలుపుకున్నట్లైతే మహావిష్ణు లోకమైన పరమపదాన్ని దర్శించగలుగుతారు. ఎప్పుడైతే వారు పరమపురుషుణ్ణి తమ మనసులో నిలుపుకున్నారో అప్పుడే శ్రీహరి అంశ అయిన కాలాధిష్ఠాన దేవత వారి పాపాలన్నిటినీ నశింప చేస్తుంది.

చాతుర్వర్ణాలవారికీ వచ్చే పాపం అధర్మం చేయటం వల్ల ఏర్పడింది. అది తమస్సు లోభం అనే గుణాల వల్ల కలిగింది. ఈ రెండు గుణాలు ప్రజల్లో రాగ ద్వేషాల రూపంలో ఉండి వారి సాధనకి ఆటంకం కలిగిస్తాయి. దీనివల్ల ప్రజలకి సహజసిద్ధి (సారూప్యముక్తి లభించదు. కేవలం లౌకిక కార్యాలకి పనికి వచ్చే అష్టసిద్ధులు మాత్రమే లభిస్తాయి. వారు చేసిన పుణ్యం సాధనవల్ల వచ్చిన సిద్ధులు కొంతకాలానికి క్షీణించిపోతాయి. తిరిగి వారు పాపాలు చేస్తూ ద్వంద్వాలైన రాగ ద్వేషాలకీ, సుఖదుఃఖాలకీ లొంగిపోయి ఎన్నో బాధలు పడుతుంటారు.

పాపం ద్వారా తమకు వచ్చిన దుఃఖాన్నించి ఉపశమనం పొందటం కోసం ప్రజలంతా ఎడారి ప్రాంతాలు, పర్వత ప్రాంతాలకీ వెళ్ళి అక్కడ పెద్ద, చిన్న

గ్రామాలని నిర్మించుకున్నారు. చలి, ఎండ, వర్షం బారిన పడకుండా ఉండేందుకు ఇళ్ళు వాకిళ్ళు నిర్మించుకోవటం మొదలుపెట్టారు. ఆ తరువాత జీవనం కోసం వ్యవసాయం పశుపోషణ తదితర వ్యాపారాల్ని కల్పించుకున్నారు. అలాగే శిల్పాది హస్త కళల్ని కూడా పెంపొందించుకున్నారు. ఆ తరువాత యవగోధుమలు లాంటి పదిహేడు రకాల పంటల్ని పండించటం ప్రారంభించారు. అవి ఏమిటంటే!

**అహారధాన్యాలు :** 1.వ్రీహులు 2.యవలు 3.గోధుమలు 4 నువ్వులు 5.ప్రియంగువులు (కొఱ్ఱలు) 6.ఉదారములు (ధరలు అనేవడ్లు) 7.కోరదూషములు 8.సతీసకములు (అంకలు అనే పప్పుధాన్యం) 9.మాషాలు (మినుములు) 10.ముద్గములు (పెసలు) 11మసూరాలు (చిరుసెనగలు) 12.నిష్పాపాలు (అనుములు) 13.కులుద్ధాలు (ఉలవలు) 14.అఢ్యకాలు (కందులు) 15.చణకాలు (సెనగలు) 16.శణాలు (జనుములు) – ఇవి ఆహారం కోసం పండిన ధాన్యవిశేషాలు

**యజ్ఞాలలో ఉపయోగించే ధాన్యాలు :** ప్రజలు కేవలం తమ ఆహారం కోసమే కాకుండా యజ్ఞాలలో ఉపయోగించే ధాన్యవిశేషాల్ని కూడా పండించటం మొదలుపెట్టారు. అవి మొత్తం పద్నాలుగురకాలు. 1.వ్రీహులు (ఎర్రవడ్లు) 2.యవలు 3.మాషాలు 4.గోధుమలు 5.అనువులు 6.తిలలు (నువ్వులు) 7.ప్రియంగువులు 8.కులుద్థాలు (ఉలవలు) 9. శ్యామాకాలు (చామలు) 10.నీవారాలు (నివ్వరి ధాన్యం) 11.జర్తిలాలు (అడవినువ్వులు) 12.గవేధుకలు (అడవి గోధుమలు) 13.వేణుయవలు(వెదురు బియ్యం) 14.మర్కటాలు (ఒకరకం ధాన్యం). ఇవి కూడా గాత్యూలు ఆరణ్యకాలు అని రెండు రకాలుగా చెప్పబడ్డాయి.

ఈ ద్రవ్యాలన్నీ ప్రజలతో పాటు యజ్ఞయాగాది క్రతువుల కోసం సృష్టించబడ్డాయి. మానవులకి యజ్ఞం చేయటమే ఉత్తమమైన కార్యం.దాని ద్వారానే వారు పాపాల్ని పోగొట్టుకోగలుగుతారు. అయితే కాలం చేత సృష్టించబడ్డ పాపం అనే బిందువు కొందరు మానవుల్లో ప్రవేశించటంతో

వారంతా దేవతల్ని, యజ్ఞయాగాదిక్రతువుల్ని, సదాచారాలని నిందించే వారుగా తయారయ్యారు. కాలక్రమంలో అలాంటివారు ఎక్కువయ్యారు. అప్పుడు ప్రజాపతి ప్రజల జీవన విధానాన్ని అనుసరించి వారి గుణాల ప్రకారం ఒక విభాగాన్ని ఏర్పరిచాడు. అదే చాతుర్వర్ణవిభాగం.

వర్ణాశ్రమధర్మాలని, స్వధర్మాన్ని శ్రద్ధగా పాటించే అన్నివర్గాల వారికీ తగిన పుణ్యలోకాల్ని పరమాత్మ సృష్టించాడు. కర్మానుష్ఠానం చేసే బ్రాహ్మణులకి ప్రాజాపత్యస్థానాన్ని, యుద్ధాలలో పరాక్రమం చూపే క్షత్రియులకి ఇంద్రస్థానాన్ని, స్వధర్మనిరతులైన వైశ్య వర్ణంవారికి వాయుదేవతా స్థానాన్ని, సేవల ద్వారా ఉత్తమ పుణ్యాన్ని అర్జించిన శూద్రులకి గంధర్వ స్థానాన్ని ఏర్పరిచాడు. ఇక్కడ స్థానం అంటే లోకం అని గ్రహించాలి.

అదేవిధంగా ఊర్ధ్వరేతస్కులైన యతులకి ఎనభైఎనిమిదివేల దివ్య స్థానాలు (లోకాలు) ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా నైష్ఠిక బ్రహ్మచారులకి, వానప్రస్థాశ్రమం స్వీకరించినవారికి, సప్తర్షుల స్థానం(లోకం) నిర్దేశించబడింది. ఇక గృహస్థులకి ప్రాజాపత్య (బ్రహ్మలోకం) స్థానం, సన్న్యాసులకి బ్రహ్మస్థానం (పరబ్రహ్మైక్యం) అత్మసంతృప్తులైన యోగులకి అమృతస్థానం ఏర్పాటుచేసాడు పరమాత్మ. ఈ అన్ని స్థానాలకన్నా బ్రహ్మధ్యానపరాయణులు, యోగులు పొందే ఆ పరబ్రహ్మ స్థానమే అన్నిటికన్నా ఉత్తమమైనది.

సూర్యచంద్రాది గ్రహాలు ఆయా గ్రహాల అధికారంలో ఉండే స్థానాలకి వెళ్ళిన జీవులు తిరిగి మాటిమాటికీ జన్మలెత్తుతూనే ఉంటారు. కానీ శ్రీమహావిష్ణువు ద్వాదశాక్షర మహామంత్రాన్ని ధ్యానించేవారు. ఉత్తమ స్థానానికి వెళ్ళారే తప్ప వారెవరూ తిరిగి మరోజన్మని ఎత్తలేదు. అనగా వారంతా ముక్తి పొందారని భావం.

ఇక స్వధర్మాన్ని పాటించని వారికి వేదాల్ని, శాస్త్రాల్ని నిందించినవారికి తామిస్రం, అంధతామిస్రం, రౌరవం, మహారౌరవం, అసిపత్రవనం, ఘోరం, కాలసూత్రం, అవీచికం అనే ఘోరనరకాలు స్థానాలుగా ఏర్పాటు చేయబడ్డాయి.

# బ్రహ్మ చేసిన సృష్టి

బ్రహ్మదేవుడు సృష్టిచేయాలని సంకల్పించగానే మొదట, ఆయన మనస్సు నుంచి సంతానం ఆవిర్భవించారు. బ్రహ్మ మనసునుంచి పుట్టి ఆ జీవులందరూ పుట్టుకతోనే కార్యకరణాలతో సహా జన్మించారు. అనగా వారితోపాటు చక్షురాది ఇంద్రియాలు ఆకాశాది పంచభూతాలు ఒకేసారి ఆవిర్భవించాయని భావం. తరువాత బ్రహ్మ శరీరాంగాల నుంచి ఎంతోమంది క్షేత్రజ్ఞులు (జీవులు) అలాగే స్థావర జంగమాలు కూడా పుట్టాయి. అయితే వీటివల్ల తన సంతానం వృద్ధి చెందలేకపోవటాన్ని బ్రహ్మదేవుడు గమనించాడు. వెంటనే తన మనసునుంచి మరికొంతమందిని సృష్టించాడు. వారెవరంటే!

నవబ్రహ్మలు, భృగువు, పులస్త్యుడు, పులహుడు, పులిహరుడు, క్రతువు, అంగిరసుడు, మరీచి, దక్షుడు, అత్రి, వశిష్టుడు, అనే పురాణ ప్రసిద్ధులు, ఖ్యాతి, విభూతి, సంభూతి, క్షమప్రీతి, సన్నతి, ఊర్జ, అనసూయ, ప్రసూతి అనే కన్యలు. బ్రహ్మదేవుడు ఈ కన్యల్ని "వరుసగా భృగ్వాది మహర్షులకి భార్యలు కండి" అని ఆజ్ఞాపించాడు. వీరందరికన్నా ముందుగా బ్రహ్మ మనసునుంచి పుట్టినవారు సనకాది మహర్షులు వారు సంసారం మీద విరక్తితో జ్ఞానులుగా మారి తపస్సు చేసుకోవాలని వాంఛించారు. ఆ విషయాన్నే తమ తండ్రి బ్రహ్మదేవుడికి విన్నవించారు. వారి విన్నపాన్ని వినగానే బ్రహ్మగారికి కోపం వచ్చింది. అది సామాన్యమైన కోపం కాదు. ముల్లోకాల్నీ దహించేంత కోపం కలిగింది. దానివల్ల ఆయన కనుబొమలు ముడిపడ్డాయి. వెంటనే దాని మధ్యలోంచి మధ్యాహ్న మార్తాండ తేజస్సుతో రుద్రుడు ఆవిర్భవించాడు.

అలా ఆవిర్భవించిన రుద్రుడు సగం స్త్రీగా, సగం పురుషుడుగా వున్నాడు. అతన్ని చూసిన బ్రహ్మ "రుద్రా! ఇకనీవే నిన్ను నీవే రెండు రూపాలుగా విభాగించుకో" అని చెప్పి అంతర్ధానమయ్యాడు. బ్రహ్మ ఆజ్ఞననుసరించి రుద్రుడు తనని తాను స్త్రీగా, పురుషుడిగా రూపొందించుకున్నాడు. తన పురుషరూపాన్ని తిరిగి పదకొండు రూపాలుగా విడదీసాడు. అలాగే స్త్రీరూపాన్ని కూడా సౌమ్యం, అసౌమ్యం అని రెండు రకాలుగా విభాగించాడు.

తరువాత బ్రహ్మదేవుడు తనకు జన్మించిన స్వాయంభువ మనువుని పిలిచి అతన్ని ప్రజాపతిగా ఎన్నికచేసాడు. ఆ మనువు తన తపశ్శక్తితో శతరూప అనే స్త్రీని భార్యగా స్వీకరించాడు. ఆ దంపతులిద్దరికీ ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు అనే కుమారులు, ప్రసూతి, ఆకూతి అనే కుమార్తెలు జన్మించారు. వారిద్దరూ రూపగుణ సంపన్నులు. స్వాయంభువమనువు ప్రసూతిని 'దక్షుడికి', ఆకూతిని 'రుచి' కి ఇచ్చి వివాహం చేసాడు. రుచి–ఆకూతి దంపతులకి యజ్ఞుడు–దక్షిణ అనే (స్త్రీ –పురుషులు) వారు జన్మించారు. తిరిగి ఆ యజ్ఞ–దక్షిణాదేవి దంపతులకి పన్నెండుమంది పుత్రులు ఉదయించారు.

యజ్ఞుడి కుమారులు పన్నెండు మందీ స్వాయంభువ మన్వంతరంలో 'యాములు' అనే దేవతలుగా ప్రసిద్ధిచెందారు. ఇక దక్షప్రజాపతి ప్రసూతి ద్వారా 24మంది కుమార్తెల్ని కన్నాడు. వారే – శ్రద్ధ, లక్ష్మి, ధృతి, తుష్టి, పుష్టి, మేధ, క్రియ, బుద్ధి, లజ్జ, వపువు, శాంతి, సిద్ధి, కీర్తి. ఈ పదమూడు మంది దక్షుడి కుమార్తెల్నీ 'ధర్ముడు' అనేవాడు భార్యలుగా స్వీకరించాడు. వారి తరువాత – ఖ్యాతి, సతి, సంభూతి, స్మృతి, ప్రీతి, క్షమ, సన్నతి, అనసూయ, ఊర్జ, స్వాహా, స్వధా అనే పదకొండు మంది కుమార్తెల్నీ వరుసగా భృగువు – భవుడు – మరీచి – అంగిరసుడు – పులస్త్యుడు – పులహుడు – క్రతువు – అత్రి – వశిష్ఠుడు – అగ్ని, పితృదేవతలు భార్యలుగా స్వీకరించారు.

ధర్ముడి భార్యలైన పదమూడుమంది దక్షుడికి కుమార్తెలు వరుసగా, శ్రద్ధ–కాముణ్ణి, లక్ష్మి–దర్పుణ్ణి, ధృతి–నియముణ్ణి, తుష్టి–సంతోషుణ్ణి, పుష్టి–లోభుణ్ణి, మేధ–శ్రుతుణ్ణి, క్రియ–దండుణ్ణి అలాగే నయ–వినయుల్ని, బుద్ధి–బోధుణ్ణి, లజ్జా–వినయుణ్ణి, వపువు–వ్యవసాయుణ్ణి, శాంతి–క్షేముణ్ణి కన్నారు.

## ప్రళయ స్వరూపం

శ్రీమహావిష్ణువు తానే లయకారుడిగా మారి సృష్టిని లయం చేస్తాడు. ప్రళయం నాలుగు విధాలు 1.బ్రహ్మప్రళయం అనగా నైమిత్తిక ప్రళయం

(బ్రహ్మకు కల్పాంతం) 2.ప్రాకృతిక ప్రళయం 3.అత్యంతిక ప్రళయం 4.నిత్యప్రళయం అని వీటిలో బ్రహ్మ ప్రళయంలో విష్ణుభగవానుడు నిద్రిస్తాడు. ప్రాకృత ప్రళయంలో ఈ జగత్తంతా ప్రకృతిలో లయమైపోతుంది. అలాగే యోగి పరమాత్మలో లయమైపోయేది అత్యంత ప్రళయంలో. ఇక పగలు రాత్రి జీవులు పొందే నిద్ర నిత్యప్రళయంగా చెప్పబడుతుంది.

ప్రకృతిలో జీవులందరూ పుట్టటాన్ని ప్రాకృత సృష్టి అంటారు. ఇక దైనందిన సృష్టి–అనగా భూతాలు ప్రతిరోజూ పుట్టటం, నిద్రనుంచి లేవటం (జాగృతస్థితి) అని. దీనినే పురాణజ్ఞులు నిత్యసర్గం అంటారు. ఈ విధంగా విష్ణు పరమాత్మ సకల జీవుల శరీరాలలో స్వయంగా కొలువుండి, సృష్టి స్థితిలయాల్ని చేస్తూ వుంటాడు. సృష్టి, స్థితి, వినాశనాలు చేసే శక్తులన్నీ శ్రీమహావిష్ణువు ద్వారా ఆవిర్భవించినవే. వీటినే సత్తరజస్తమో గుణాత్మకమైన శక్తులంటారు. ఈ మూడు శక్తులూ ఒకసారి అతిక్రమించి నడుస్తాయి. ఒక్కొసారి అసలు నడవనే నడవవు. మరోసారి పునరావృతంకావు.

## రుద్రసృష్టి

కల్పం ప్రారంభంలో బ్రహ్మదేవుడు తనతో సమానుడైన ఒక పుత్రుడు కావాలని సంకల్పించాడు. వెంటనే ఆయన ఒడిలో నీలలోహితుడనే కుమారుడు ఉదయించాడు. పుట్టిన వెంటనే ఆ నీలలోహితుడు సుస్వరంగా ఏడవటం ప్రారంభించాడు. అప్పుడు బ్రహ్మదేవుడు పుత్రా! ఎందుకు ఏడుస్తున్నావు అని అతన్ని ప్రశ్నించగా, తండ్రీ నాకు ఒక పేరు పెట్టు అని అడిగాడు నీలలోహితుడు. “నాయనా! నీ పేరు నేటి నుంచి ‘రుద్రుడు’. ఈ పేరుతోనే నీవు విఖ్యాతి చెందుతావు. ఇకనైనా ఏడుపు ఆపు” అన్నాడు. తిరిగి ఆ శిశువు ఏడవటం మొదలు పెట్టాడు. అది చూసిన బ్రహ్మ నీలలోహితుడికి – భవుడు, శర్వుడు, ఈశానుడు, పశుపతి, భీముడు, ఉగ్రుడు, మహాదేవుడు, అని ఏడుపేర్లు పెట్టాడు. ఇలా మొత్తం రుద్రులు ఎనిమిది రూపాలు ధరించారు.

సూర్యుడు, జలం, భూమి, వాయువు, అగ్ని, ఆకాశం,దీక్షితుడైన విప్రుడు, సోముడు అనేవి అష్టరుద్రులకి స్థానాలుగా వున్నారు. ఇక వీరికి

భార్యలుగా సువర్చల, ఉష సువేశి, శివ, స్వాహా, దిక్కులు, దీక్షా, రోహిణీ అనే ఎనిమిది మందీ ఉన్నారు. ఈ విధంగా అష్టమూర్తులు తమ భార్యల ద్వారా ఎంతోమంది సంతానాన్ని కన్నారు. వారంతా పుత్ర పౌత్ర పరంపరగా వృద్ధి చెంది జగత్తంతా వ్యాపించారు.

ఈ అష్టరుద్రుల స్థానాధిపతులైన సూర్యుడికి–శని, జలానికి–శుక్రుడు, భూమికి–కుజుడు, వాయువుకి–మన్మథుడు, అగ్నికి–స్కందుడు, ఆకాశానికి స్వర్గం, దీక్షితుడైన విప్రుడికి సంతానుడు, చంద్రుడికి (సోముడు) బుధుడు అనేవారు పుత్రులుగా జన్మించారు.

ఈ విధంగా బ్రహ్మపుత్రుడైన రుద్రుడు సృష్టిని పెంపొందించి తాను దక్షుడి కుమార్తె సతీదేవిని భార్యగా స్వీకరించాడు. అనంతరకాలంలో ఆ సతీదేవి దక్షుడు చేసిన అవమానాన్ని తట్టుకోలేక తనశరీరాన్ని ఆహుతి చేసుకుంది. తిరిగి ఆమె హిమవంతుడి భార్య మేనకాదేవి శరీరంలోకి ప్రవేశించి 'ఉమ' అనే పేరుతో ఉదయించింది. ఆ ఉమాదేవిని శంకరుడు వివాహం చేసుకున్నాడు.

## మహాలక్ష్మీ - మహావిష్ణువు

మహాలక్ష్మీ దేవి మహావిష్ణువుకి అనపాయిని. అనగా ఎప్పుడూ ఆయన్ని విడిచివుండనిది. విష్ణువు ఎలా నిత్యమైనవాడో, సర్వాంతర్యామో! అదేవిధంగా మహాలక్ష్మికూడా ఆయనలాగానే సర్వాంతర్యామి, నిత్యమైనది. విష్ణువు అర్థమైతే లక్ష్మీదేవి శబ్దం. లక్ష్మీదేవి నీతి అయితే శ్రీహరి న్యాయం. విష్ణువు జ్ఞానమైతే, లక్ష్మీదేవి బుద్ధి, ఆయన ధర్మమైతే ఈవిడ సత్క్రియ, విష్ణువు యజ్ఞం–లక్ష్మీదేవి దక్షిణ, లక్ష్మిహవిస్సు–శ్రీహరి పురోడాశం. శ్రీదేవి చిదగ్ని–శ్రీహరి యూపస్తంభం. లక్ష్మీదేవి స్వాహా రూపిణి–విష్ణువు అగ్ని. అలాగే శంకరుడు విష్ణువైతే –లక్ష్మీదేవి గౌరి అయ్యింది. సూర్యుడు విష్ణువు – ప్రభ లక్ష్మి, శ్రీదేవి ద్యులోకం–ఆకాశం మహావిష్ణువు. సముద్రం శ్రీహరి–చెలియలిగట్టు లక్ష్మీదేవి. ఇంద్రుడు విష్ణువు – శచీదేవి లక్ష్మి.

యముడు శ్రీహరి–ధూమోర్ణ అనే యముడిభార్య లక్ష్మీదేవి. సంపద లక్ష్మీదేవి – కుబేరుడు విష్ణువు. శ్రీదేవి దేవసేన–షణ్ముఖుడు శ్రీహరి. కాష్ఠలక్ష్మి – నిముషం విష్ణువు. ముహూర్తం ముకుందుడు–కళ లక్ష్మీదేవి. వెన్నెల లక్ష్మి – వెలుగు శ్రీహరి, తీగలక్ష్మీదేవి–చెట్టు విష్ణువు. పగలు శ్రీహరి –రాత్రి స్వరూపిణి శ్రీదేవి. వరుడు విష్ణువు–వధువు లక్ష్మీదేవి. నదం శ్రీహరి – నది శ్రీదేవి. రతి లక్ష్మీదేవి – రాగం గోవిందుడు.

ఈవిధంగా సకలదేవతల్లో, మానవుల్లో, పశుపక్ష్యాదుల్లో పురుషులందరిలో పురుషోత్తముడు, స్త్రీలందరిలో శ్రీదేవి కొలువై వున్నారు.

## ఇంద్రుడి రాజ్య భంగం

మునులందరిలో దుర్వాస మహర్షి ఎంతో గొప్పవాడు. ఆయన రుద్రాంశతో జన్మించిన వాడవటంవల్ల ఆయనకి కోపం ఎక్కువ. ఒకనాడు దుర్వాసుడు భూలోకంలో సంచరిస్తుండగా! ఒక విద్యాధరి దివ్యమైన పూలమాలని చేతిలో పట్టుకుని ఆయనకి కనిపించింది. ఆ పూలమాల ఎంతో సుగంధబరితమైన పరిమళాలని వెదజల్లుతోంది. దాన్ని చూసి దుర్వాసుడు ముచ్చటపడ్డాడు. తనకిమ్మని ఆమెని అడిగాడు. ఆవిద్యాధరి సంతోషంగా తన చేతిలోని మాలని ఆయనకందించింది.

దుర్వాసుడు దివ్యమైన ఆపూలమాలని ధరించి ఆనందంతో గెంతులు వేస్తూ అన్ని లోకాలు తిరిగి చివరికి స్వర్గలోకంలోకి వచ్చాడు. ఎదురుగా ఐరావతాన్ని ఎక్కి ఊరేగింపుగా వస్తున్న దేవేంద్రుడు ఆయనకి కనిపించాడు. వెంటనే దుర్వాసుడు తన తలకి చుట్టుకున్న పూలమాలను తీసి ఏనుగు మీద కూర్చున్న ఇంద్రుడి మీదకి విసిరేశాడు. ఇంద్రుడు ఆ మాలను గ్రహించి దాన్ని ధరించకుండా ఐరావతం మీదకి విసిరాడు. ఆ ఐరావతం ఆ పూలమాలని తొండంతో అందుకుని దాని విలువ తెలియక ఛిన్నాభిన్నం చేసింది. ఆ దృశ్యాన్ని చూసిన దుర్వాసుడికి కోపం వచ్చింది.

ఓరీ! దేవేంద్రా! ఐశ్వర్యమదంతో నీకు కళ్ళు నెత్తికెక్కాయి. నేనిచ్చిన కల్పసుమమాల లక్ష్మీప్రదమైనది. ఎంతో విలువైనది. దాన్ని గ్రహించి, కనీసం

నన్ను అభినందించలేకపోయావు. పోనీ దాన్ని ధరించావా అంటే అదీలేదు. ఎంతో నిర్లక్ష్యంగా నీమీద గజం మీదకి విసిరేశావు. ఇకనుంచి నీ త్రిలోక సామ్రాజ్యలక్ష్మి తరిగి పోతుంది. నేను కోపంతో కనుబొమలు ముడిస్తే చాలు లోకాలన్నీ దడదడలాడి పోతాయే. అలాంటి నన్ను అవమానిస్తావా! ఎంతధైర్యం నీకు'' అని గద్దించాడు. దుర్వాసుడి శాపవచనాలు విన్న ఇంద్రుడికి జ్ఞానోదయమైంది. వెంటనే మదగజం మీద నుంచి క్రిందకి దిగి క్షమించమని ఆయన పాదాలపై పడ్డాడు. అయితే దుర్వాసుడు అతన్ని క్షమించలేదు. నా శాపం ఫలించక తప్పదు. నీలాంటి గర్విష్టికి ఇదే తగిన శాస్తి అని చెప్పి వెంటనే అక్కడనుంచి వెళ్ళిపోయాడు దుర్వాసుడు. ఇక చేసేదేమీలేక ఎంతో బాధపడుతూ ఇంద్రుడు అమరావతికి బయలుదేరాడు.

దుర్వాసుడి శాపఫలితంగా దేవేంద్రుడు రాజ్యభ్రష్టుడయ్యాడు. దానివల్ల ఆనాటినుంచీ ముల్లోకాల సౌందర్యం తగ్గిపోయింది. ఓషధుల పంటలు క్షీణించిపోయాయి. యజ్ఞయాగాలు ఎక్కడా జరగటం లేదు. తాపసులు తపస్సు చేయటం మానేసారు. ప్రజలంతా ధార్మిక కార్యక్రమాల పట్ల విముఖులై పోయారు.

ఎక్కడ సత్త్వగుణం ఉంటుందో అక్కడ లక్ష్మి ఉంటుంది. ఎక్కడ లక్ష్మి ఉంటుందో అక్కడే సత్త్వగుణం కూడా వుంటుంది. ఐశ్వర్యాన్ని కోల్పోయిన వారిలో సత్త్వగుణం అనేది కూడా నశిస్తుంది. ఆ గుణమే లేకపోతే మిగిలిన గుణాలు కూడా నశించిపోతాయి. ఆ విధంగా గుణసంపద గనక లేకపోతే బలం, పరాక్రమం లాంటివన్ని శూన్యమైపోతాయి. ఈ రెండూ లేనివాడు ఇతరులకి అవలీలగా లొంగిపోతాడు.

ఈ విధంగా లోకాలన్ని సత్త్వశూన్యాలై పోవటంతో దైత్యులు, దానవులు స్వర్గలోకం మీదకి దండెత్తారు. బలాన్ని, పరాక్రమాన్ని కోల్పోయిన ఇంద్రుడు వారి చేతిలో సులువుగా ఓడిపోయాడు. ఎలాగో ప్రాణాలు దక్కించుకుని మిగిలిన దేవతలతో కలసి బ్రహ్మదేవుణ్ణి శరణువేడాడు. అప్పుడు బ్రహ్మ ఇంద్రుడితో

'నాయనా! నేనూ మీతో వస్తాను. మనందరం కలిసి పాలసముద్రం ఉత్తర తీరానికి వెళ్ళి అక్కడున్న శ్రీహరిని స్తుతిద్దాం అనిచెప్పాడు. అలా అందరూ కలసి శ్రీహరి సమక్షానికి వచ్చారు. బ్రహ్మ దేవుడు వేదవాక్కులతో శ్రీహరిని ఇలా స్తుతించటం ప్రారంభించాడు.

## బ్రహ్మ చేసిన విష్ణుస్తుతి

నమామిసర్వేసర్వేశమనన్తమజమవ్యయమ్ ।
లోకధామధరాధారమ ప్రకాశమభేదినమ్ ॥ 1

నారాయణమణీయాంసమశేషాణా మణీయసామ్ ।
సమస్తానాంగరిష్ఠం చభూరాదీనాంగరీయసామ్ ॥ 2

యత్రసర్వం యతస్సర్వముత్పన్నం యత్పురస్సరమ్ ।
సర్వభూతశ్చయః ప్రోక్తః పరాణామపియఃపరః ॥ 3

పరః పరస్మాత్పురుషాత్పరమాత్మస్వరూపధృత్ ।
యోగిభిశ్చిన్త్యతేయోఽసౌముక్తి హేతోర్ముముక్షుభిః ॥ 4

సత్త్వాదయోనసన్తీశేయత్రచప్రాకృతాగుణాః ।
సశుద్ధస్సర్వశుద్ధేభ్యః పుమానాద్యః ప్రసీదతు ॥ 5

కాలాకాష్ఠా నిమేషాదికాలసూత్రస్యగోచరే ।
యస్యశక్తిర్నశుద్ధస్య ప్రసీదతు సనోహరిః ॥ 6

ప్రోచ్యతేపరమేశోఽజోయశ్శుద్ధోప్యుచారతః ।
ప్రసీదతుసనోవిష్ణురాత్మాయస్సర్వదేహినామ్ ॥ 7

యఃకారణం చకార్యం చకారణస్యాపికారణమ్ ।
కార్యస్యాపిచయః కార్యం ప్రసీదతు సనోహరిః ॥ 8

కార్యకార్యస్యయత్కార్యం తత్కార్యస్యాపియస్స్వయమ్ ।
తత్కార్యకార్యభూతో యస్తతశ్చప్రణతాస్స్మతమ్ ॥ 9

కారణంకారణస్యాపితస్యకారణకారణమ్ ।
తత్కారణానాం హేతుంతం ప్రణతాస్స్మసురేశ్వరమ్ ॥ 10

భోక్తారంభోజ్యభూతంచ స్రష్టారం సృజ్యమేవచ ।
కార్యకర్తృస్వరూపంతం ప్రణతాస్మపరంపదమ్ ॥ 11

విశుద్ధబోధవన్నిత్యమజమక్షయమవ్యయమ్ ।
అవ్యక్తమవికారం యత్తద్విష్ణోః పరమంపదమ్ ॥ 12

నస్థూలం నచసూక్ష్మం యన్నవిశేషణగోచరమ్ ।
తత్పదంపరమం విష్ణోః ప్రణమామసదాఽ మలమ్ ॥ 13

యస్యాయుతాయుతాంశేవిశ్వశక్తిరియంస్థితా ।
పరబ్రహ్మస్వరూపస్య ప్రణమామస్తమవ్యయమ్ ॥ 14

యద్యోగినస్సదోద్యుక్తాః పుణ్యాపాపక్షయేక్షయమ్ ।
పశ్యన్తిప్రణవేచిన్త్యం తద్విష్ణోః పరమం పదమ్ ॥ 15

యన్నదేవానమునయోనచాహంనచశంకరః ।
జానన్తిపరమేశస్య తద్విష్ణోః పరమం పదమ్ ॥ 16

శక్తయోయస్యదేవస్యబ్రహ్మ విష్ణుశివాత్మికాః ।
భవన్త్య భూతపూర్వస్యతద్విష్ణోః పరమం పదమ్ ॥ 17

సర్వేశసర్వభూతాత్మన్ సర్వసర్వాశ్రయాచ్యుత ।
ప్రసీదవిష్ణోభక్తానాం వ్రజనోదృష్టిగోచరమ్ ॥ 18

*(శ్లో॥40-57)*

## దేవర్షులు చేసిన విష్ణుస్తుతి

ఆద్యోయజ్ఞః పుమానిజ్యో యఃపూర్వేషాంచపూర్వజః ।
తంనతాస్మజగత్స్రష్టుః స్రష్టారమవిశేషణమ్ ॥ 1

భగవన్ భూతభవ్యేశయజ్ఞమూర్తిధరావ్యయ ।
ప్రసీద ప్రణతానాంత్వం సర్వేషాం దేహిదర్శనమ్ ॥ 2

ఏషబ్రహ్మాసహాస్మాభిస్సహరుద్రైలోచనః ।
సర్వాది త్యైస్సమంపూషాపావకోఽయం సహాగ్నిభిః ॥ 3

అశ్వినౌవసవశ్చైవసర్వేచైతే మరుద్గణాః ।
సాధ్యావిశ్వేతథాదేవాదేవే న్ద్రశ్చాయ మీశ్వరః ॥ 4

ప్రణమాప్రవణానాథదైత్యసైన్యపరాజితాః ।
శరణంత్వామనుప్రాప్తాస్సమస్తాదేవతాగణాః ॥ 5 *(శ్లో॥61-65)*

ఈ విధంగా బ్రహ్మదేవుడు దేవతలు మహర్షులు శ్రీమహావిష్ణువుని స్తుతించగానే, శంఖ, చక్ర, గదాధారిగా, అపూర్వమైన దివ్యతేజస్సుతో వెలిగిపోతూ వారిముందు ప్రత్యక్షమయ్యాడు శ్రీహరి. జగన్మోహనాకారంతో దివ్యమంగళ స్వరూపుడుగా దర్శనమిచ్చిన మహావిష్ణువుని, అందరూ కలిసి సామూహికంగా దర్శనమిచ్చిన మహావిష్ణువుని, అందరూ కలిసి సామూహికంగా మరోసారి ఇలా స్తుతించారు.

## దేవతాకృత విష్ణుస్తుతి

నమోనమోవిశేషస్త్వం త్వం బ్రహ్మా త్వంపినాకధృత్ ।
ఇన్ద్రస్త్వమగ్నిః పవనోవరుణస్సవితాయమః ॥ 1

వసవోమరుతస్సాధ్యావిశ్వేదేవగణాభవాన్ ।
యోఽయంతవాగ్రతోదేవసమస్తో దేవతాగణః ॥ 2

సర్వమేవజగత్స్రష్టాయతస్సర్వగతోభవాన్ ।
త్వంయజ్ఞస్త్వంవషట్కారస్త్వమోఙ్కారః త్వం ప్రజాపతిః ॥ 3

వేత్తావేద్యంచసర్వాత్మం స్త్వన్మయంచాఖిలంజగత్ ।
త్వామార్తాశ్శరణం విష్ణో ప్రయాతాదైత్య నిర్జితాః ॥ 4

వయం ప్రసీదసర్వాత్మం స్తేజసాఽఽప్యాయయస్వనః ।
తావదార్తిస్తథావాఞ్ఛా తావన్మోహస్తథాసుఖమ్ ॥ 5

యావన్న యాతి శరణం త్వామశేషాఘనాశనమ్ ।
త్వం ప్రసాదం ప్రసన్నాత్మన్ ప్రపన్నానాం కురుష్వనః ॥
తేజసాంనాథసర్వేషాం స్వశక్త్యా ఽఽప్యాయనంకురు ॥ 6

*(శ్లో॥69-74)*

దేవతలందరి చేతా ఘనంగా స్తుతించబడ్డ శ్రీమహావిష్ణువు వారందర్నీ ప్రసన్నంగా చూస్తూ "దేవతలారా! మీ అందరిలో వున్న తేజస్సు తిరిగి ప్రకాశించాలంటే ఓ పనిచేబుతాను చేయండి. మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి సర్పాన్ని త్రాడుగా చేసుకుని పాలసముద్రాన్ని చిలకండి. ఈ పని మీ ఒక్కరి వల్లాకాదు. రాక్షసుల దగ్గరకి వెళ్ళి వారిని కూడా ఈ మథనంలో భాగస్వాములు కమ్మని ఒప్పించండి. సముద్రమథనం ద్వారా అందులోంచి అమృతం పుడుతుంది. దాన్ని త్రాగి మీరంతా అమితబలవంతులు, అమరులు అవ్వండి. నేను దైత్యులకి అమృతం అందకుండా చూస్తాను" అని చెప్పాడు.

## క్షీరసాగర మథనం

శ్రీమహావిష్ణువు ఉపదేశాన్ననుసరించి దేవతలు అసురలతో సంధి చేసుకుని క్షీరసాగర మథనంలో వారు కూడా పాల్గొనేలా ఒప్పించారు. ముందుగా ఎన్నో రకాల ఓషధుల్ని తెచ్చి పాలసముద్రంలో వేశారు. ఒక శుభమూహూర్తాన దేవతలు దానవులు కలిసి సాగరమథనం ప్రారంభించారు. వాసుకిని తాడుగా చేసుకున్నాక దాని తలవైపు దేవతలు, తోకవైపు దానవులు పట్టుకున్నారు. అప్పుడు శ్రీహరి మాయోపాతంతో అసురుల్ని రెచ్చగొట్టి వారంతట వారే తలవైపు పట్టుకునేలా చేసాడు. అప్పుడు దేవతలు తిరిగి తోకవైపుకి వచ్చారు. సాగర మథనం కొనసాగుతోంది. భయంకరమైన వత్తిడికి తట్టుకోలేక వాసుకి ముఖం నుంచి కాలకూట విషాగ్ని జ్వాలలు బైటికి వచ్చాయి. ఆ జ్వాలల ధాటికి ఎంతోమంది అసురులు మాడిమసైపోయారు. అంతలో మందర పర్వతం నీటిలోపల కూరుకుపోగా, శ్రీహరి కూర్మరూపాన్ని ధరించి ఆ పర్వతాన్ని తిరిగి పైకెత్తాడు. తిరిగి మథనం కొనసాగింది.

ముందుగా పాలకడలిలోనించి దేవతలకి హవిస్సులందించే కామధేనువు ఆవిర్భవించింది. దాన్నిచూసి తమ శ్రమఫలించబోతున్నందుకు దేవతలు దానవులు చాలా ఆనందించారు. అంతనోనే అందులోనించి మత్తుగలిపే కళ్ళతో వారుణీ దేవి బైటికి వచ్చింది. ఆ వెనుకే దివ్యసుగంధ పరిమళాలను వెదజల్లుతూ